నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

## కవ్వంపల్లి నోరు అదుపులో పెట్టుకో..



మానకొండూర్ రూరల్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్

- రాజకీయాలే జీవితం కాదు
- జీవితమే రాజకీయం కాదు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ హితవు
- భారీ మెజార్టీతో రసమయి గెలుపు ఖాయమని స్పష్టం
- వ్యవసాయానికి ఏ మోటర్లు వాడుతారో రేవంత్‌కు తెలయదని ఎద్దేవా

.. 2లో

# గడపగడపకూ గులాబీ సేన

..లోపలిపేజీల్లో

రామడుగు మండలం వెలిచాలలో దివ్యాంగుడికి మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కమలాపూర్: శంభునిపల్లిలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ కౌశిక్‌రెడ్డి



### ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- కాపాడుకోండి.. కడుపులో పెట్టుకుని చూసుకుంటా
- కరెంటు కావాలా.. కాంగ్రెస్ కావాలా?
- మీరే ఆలోచించి ఓటు వేయండి .. 16లో
- గ్రామాలను ఈటల ఏనాడూ పట్టించుకోలె..
- బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల్లో ప్రచారం

### కారు జోరు.. ప్రచార హోరు..

- బీఆర్ఎస్ క్యాంపెయిన్‌కు విశేష స్పందన
- జనంతో మమేకమవుతున్న అభ్యర్థులు
- కార్నర్ మీటింగ్‌లు.. ర్యాలీలు
- ప్రతిపక్షాలపై పదునైన విమర్శలు
- ఇంటింటికీ వెళ్లి మద్దతు కూడగడుతున్న శ్రేణులు

శంకరపట్నం: ఇంటింటా ప్రచారంలో అంబాల్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు





కరీంనగర్ రూరల్: దుర్శేడ్‌లో ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు ఆధ్వర్యంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తూ..

ప్రచారంలో కారు పార్టీ జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నది. ప్రతిపక్షాలకు అందనంత వేగంతో వెళ్తున్నది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో బీఆర్ఎస్ యంత్రాంగమంతా ఎన్నికల రణక్షేత్రంలో నిమగ్నమైంది. గడగడపనూ తడుతూ తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రత్యర్థులపై పై చేయి సాధిస్తున్నది. కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో అభ్యర్థులు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్‌తో పాటు హుస్నాబాద్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ ప్రచారపర్వంలో తలమునకలయ్యారు. గల్లీల్లో కలియతిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ కారు పార్టీకి మద్దతివ్వాలని విజ్ఞప్తిచేస్తున్నారు. యువతతో కలిసి బైక్‌ర్యాలీలు తీస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో తమదైన శైలీలో ప్రసంగిస్తూ ఆకట్టుకుంటున్నారు. చేసిన పనులు ఏకరువు పెడుతూ చేయబోయే పనులు, సమస్యల పరిష్కారంపై హామీలిస్తూ.. ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ముందుకుసాగుతున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ)**



గంగాధర: మధురానగర్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్

## మోసపోతే గోసపడుతం

- బీఆర్ఎస్ అంటే వెలుతురు.. కాంగ్రెస్ అంటే చీకటి
- ఏది కావాలో ఆలోచించండి
- సంక్షేమానికి చిరునామా కేసీఆర్
- సబ్బండ వర్గాల ఆర్థికాభివృద్ధికి సీఎం కృషి
- అభివృద్ధి చేసిన.. మరోసారి ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్
- రామడుగులో ఎన్నికల ప్రచారం

.. 3, 16లో

## కేసీఆర్ చేతిలోనే రాష్ట్రం సుభిక్షం

- కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే వెళ్లేది ఢిల్లీకే
- ఆంధ్రోళ్లకు మనకు జరిగే యుద్ధమే ఈ ఎన్నిక
- ఎంపీగా గెలిపిస్తే కనిపించని బండి సంజయ్.. ఎమ్మెల్యేగా ఏమీ చేయడు
- మరోసారి గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

..3, 16లో

మల్కాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్



ఆంధ్రోళ్లు ఢిల్లీ పార్టీలతో కుమ్మక్కై పచ్చగా ఉన్న తెలంగాణను మళ్లీ దోచుకునేందుకు సిద్ధమైన్రు. ఇప్పుడు జరిగే ఎన్నిక ఆంధ్రోళ్లకు మనకు జరిగే యుద్ధం లాంటిదే.. ఏ ఒక్క తప్పు జరిగినా మన బిడ్డల భవిష్యత్తు అంధకారం అవుతుంది. సీఎం కేసీఆర్ చేతిలో ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.'' అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు కొత్తపల్లి మండలం మల్కాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో మంగళవారం ఉదయం, సాయంత్రం కరీంనగర్‌లోని 33, 34, 35 డివిజన్లలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించగా మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ప్రసంగించారు.

**- కార్పొరేషన్/ కొత్తపల్లి, నవంబర్ 14**



గన్నేరువరం: చాకలివానిపల్లిలో కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

## కాంగ్రెస్ మాయలో పడొద్దు.. ఆగం కావద్దు

- ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమే
- 24 కరెంట్ కావాలా..? మూడు గంటలు కావాలా..?
- ఎన్నికలు రాగానే కవ్వంపల్లి వస్తున్నడు
- కరోనా సమయంలో ఎక్కడున్నడు? .. 16లో
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- 200 మంది బీఆర్ఎస్‌లో చేరిక